జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

మంగళవారం | 25 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 5

## ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా ప్రచారం నిషేధం

**48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్**

**ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలు**

**బల్క్ ఎస్ఎంఎస్ లు పంపడం నిషేధం**

**ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలి**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**



*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి:*

ఈ నెల 27న జరిగే మెదక్ –నిజామాబాదు –కరీంనగర్ –ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ ) అమలులో ఉంటుందని

మిగతా 2 లో...





# తెలంగాణ రాష్ట్రంలో...
# పట్టభద్రులు కీలక పాత్ర

**నరేందర్ రెడ్డి గెలిస్తేనే సమస్యలు పరిష్కారం**

**కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి**

**కరీంనగర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి**

*కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి)*

తెలంగాణ రాష్ట్ర సాధనలో పట్టభద్రులది కీలకపాత్ర అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నరేందర్ రెడ్డికి మీరిచ్చే ఒక్క అవకాశం.. తెలంగాణ విద్యావ్యవస్థలో మార్పుకు ముందడుగన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్, మంచిర్యాల, కరీంనగర్ పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారాస అధినేత కేసీఆర్, ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం కోసం పోరాడిన పట్టభద్రుల కోసం కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు.

**ఏమీ చేయలేదని మాపై దుష్ప్రచారం.. "**

కేసీఆర్ అవసరం రాష్ట్రానికి లేదని ప్రజలు తీర్పు ఇచ్చారు. రాష్ట్రంతో పేగుబంధం తెంచుకుని పార్టీ పేరు కూడా మార్చుకున్నారు. చేసింది చాలు.. ఇక ఫామ్ హౌస్ లో విశ్రాంతి తీసుకోవాలని ప్రజలు ఆయనకు చెప్పారు. ప్రజలు తిరస్కరించినా కేసీఆర్లో మార్పు రాలేదు. ఫామ్ హౌస్లో కూర్చుని ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారు. పదేళ్లపాటు ఏమీ చేయని భారాస నేతలు.. ఇవాళ మమ్మల్ని తప్పుపడుతున్నారు. ఏడాదిలోనే మేం

మిగతా 2 లో...

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి : జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి:*

ఈనెల 24 నుండి మార్చి 1వ తేది వరకు దేశవ్యాప్తంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో "ఫైనాన్షియల్ లిటరసీ – ఉమెన్స్ ప్రాస్పారిటి (ఆర్థిక అక్షరాస్యత – మహిళల ఆర్థిక సమృద్ధి) అనే అంశంపై నిర్వహించనున్న నేపథ్యంలో ఈరోజు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడ ప్రతిని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్,

మిగతా 2 లో...

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను
# పారదర్శకంగా నిర్వహించాలి..

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్ లను పంపిణీ చేయాలి**

**ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహణ**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 36, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు 14 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు**

**ప్రతి 2 గంటలకు పోలింగ్ రిపోర్టు అందేలా సెక్టార్ అధికారులు బాధ్యత తీసుకోవాలి**

**ఎమ్మెల్సీ ఎన్నికల సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



2 లో...

# శివరాత్రికి ముస్తాబవుతున్న త్రిలింగేశ్వరుడు

### ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీ

### రెండు రోజులపాటు ప్రత్యేక పూజలు

*గోదావరిఖని , ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి )*





శివరాత్రి పర్వదినానికి త్రిలింగ రాజ రాజేశ్వర స్వామి ముస్తాబవుతున్నాడు. గోదావరిఖని జనగామ గ్రామంలోని త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో రామగుండం ఎమ్మెల్యే,సింగరేణి యాజమాన్యంతో పాటు రామగుండం కార్పోరేషన్ సహకారంతో ఆలయంలో ఏర్పాటు జరుగుతున్నాయి.గతంలో లేని విధం గా ఈ శివరాత్రి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేయడానికి ప్రత్యేక బారికేట్స్ ఏర్పాట్లు చేశారు.సింగరేణి యాజమాన్యం ఆలయం చుట్టూ మట్టి పోసి చదును చేయించింది.రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో లైటింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది.సోమవారం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ ఏర్పాట్లను పరిశీలించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు.వెయ్యి ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన దేవాలయంలో శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ జనగామ నారాయణ,అర్చకులు రుద్రభట్ల రమేష్ శర్మ తెలిపారు.శనివారం జనగామ దేవాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.బుధవా రం నుంచిరెండు రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు,వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బుధవారం ఉదయం 4 గంటలకు మంగళ వాద్యాలతో స్వామికి మేలుకొలుపు,నాలుగున్నర గంటలకు గణపతి పూజ,5 గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అనంతరం తీర్థప్రసాద వితరణ, మధ్యాహ్నం 12 గంటల ఐదు నిమిషాలకు అభిషేకాలు,అర్చనలు,సాయంత్రం 6:30 నిమిషాలకు పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవం,రాత్రి 7 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు రాత్రి 12 గంటల ఐదు నిమిషాలకు లింగోద్భవ సమయంలో బిల్వ అష్టోత్తరం,12 గంటల 30 నిమిషాలకు స్వామికి ప్రత్యేక అభిషేకం,కోడల కట్టు సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని,గురువారం సాయంత్రం ఐదు గంటల నుంచి పార్వతీ పరమేశ్వరుల రథ మహోత్సవం, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. రామగుండం ఎమ్మెల్యే సింగరేణి యాజమాన్యం రామగుండం కార్పొరేషన్ వేడుకల ఏర్పాట్లకు సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని భక్తులు అధిక సంఖ్యలో శివరాత్రి వేడుకలకు హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.విలేకరుల ఈ సమావేశంలో ఈవో ముద్దుసాని శంకర రావు, కమిటీ సభ్యులు జు వ్వాడ మాధవ రావు, జనగామ శివ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా గెలిపించండి నిరుద్యోగుల పట్ల అండగా ఉంటా

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్

*సుల్తానాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ):*



ఈనెల 27న జరిగే ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ కోరారు. సోమవారం స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో జరిగిన పట్టభద్రుల పెద్దపెల్లి నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పులి ప్రసన్న హరికృష్ణకు మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు అభిమానులు పట్టబద్రులు ఘన స్వాగతం పలికి న అనంతరం పులి ప్రసన్న హరికృష్ణను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పులి ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ ఎన్నడు ఎప్పుడు లేని విధంగా కని విని ఎరగని రీతిలో ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయ రంగులు వేస్తూ కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేస్తున్నారని, కార్పొరేట్ వ్యక్తులు పోటీ చేయడంతో హెలిక్యాప్టర్లలో తిరిగి ఎమ్మెల్సీకి ప్రచారం చేసే దౌర్భాగ్య పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా తనను ఓడించేందుకు నరేందర్ రెడ్డి కి హెలికాప్టర్ల ద్వారా ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని పట్టభద్రులు ఆలోచించాలని కోరారు. కార్పొరేట్ స్థాయి వ్యక్తులకు మధ్య బీసీ బిడ్డగా అట్టడుగు వర్గాల నుండి పోటీ చేస్తున్న తనకు పట్టభద్రుల ఆశీర్వాదం ఉందని తాను చేసిన సేవలే తన విజయానికి నాంది పలుకుతాయని స్పష్టం చేశారు. తన చివరి శ్వాస వరకు నిరుద్యోగుల పట్టభద్రుల సంక్షేమం కోసం పోరాటం చేస్తానని పులి ప్రసన్న హరికృష్ణ స్పష్టం చేశారు. తాను ఎమ్మెల్సీగా విజయం సాధించిన వెంటనే ఉపాధ్యాయ నిరుద్యోగ పట్టభద్రుల సమస్యల కోసం చట్టసభలో గల మెతుతానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సిపిఎస్ రద్దు పై పోరాటం చేస్తానని మరోసారి స్పష్టం చేశారు. ఉన్నటువంటి 7000 కోట్ల బకాయిలను చెల్లించేంతవరకుకృషి చేస్తానని పులి ప్రసన్న హరికృష్ణ తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు పట్టభద్రుల ఓటు హక్కు ఉందా అని ఆయన ప్రశ్నించారు. తాను ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందు ఎనిమిది హామీల పట్ల చిత్తశుద్ధితో కృషి చేస్తానని స్పష్టం చేసినట్లు తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు, ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు చట్టబద్ధత కల్పించే అంతవరకు కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్నటువంటి ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఎప్పుడైనా సేవా కార్యక్రమాలతో పాటు ఫోన్ ఎత్తి మాట్లాడిన సందర్భాలు ఉన్నాయని ప్రశ్నించారు. నరేందర్ రెడ్డి కేవలం ధనార్జన ధ్యేయంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ అక్రమంగా సంపాదించిన డబ్బుతో నేడు ఎమ్మెల్సీగా ఎన్నిక కావాలని చూస్తున్నారని, అలాంటి వ్యక్తికి ఎలా ఓటు వేస్తారో ఒక్కసారి ఆలోచించాలని పట్టభద్రులకు సూచించారు. ఇకపోతే బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి అనే వ్యక్తి ఎవరికైనా తెలుసా అని ప్రశ్నించారు. అలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీ టికెట్టు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రసన్న హరికృష్ణను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకురాలు కీర్తి లతా గౌడ్ తో పాటు కోట రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్, ఓయూ జెఏసి నాయకులుమహిపాల్ యాదవ్, బోయిని రంజిత్, తుమ్మ రాజ్ కుమార్, పురం రమణ, తెలంగాణ విట్టల్, మొల్గురి అంజయ్య గౌడ్, చంద్రమౌళి, సతీష్,శంకర్, జగన్, హకీమ్, తోపాటు నియోజక వర్గంలోని పట్టభద్రులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 25న గైనకాలజిస్ట్ పోస్టులకు భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

### జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

*పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి -24 :*

ఫిబ్రవరి 25న గైనకాలజిస్ట్ పోస్టులకు భర్తీకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ జరుగుతుందని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 2 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (గైనకాలజిస్ట్) , కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఫిబ్రవరి 25న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు (గైనకాలజిస్ట్) కు నెలకు లక్ష రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అసత్య ప్రచారాలతో బిజెపి గెలుపును ఆపలేరు

### బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి



*చొప్పదండి ,ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ):*

భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అయిన చిన్నమైల్ అంజి రెడ్డి పై దుష్ప్రచారం చేస్తూ కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు చేస్తుందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. చొప్పదండి పట్టణంలోని 2, 3వ వార్డ్ లో పట్టభద్రుల్ని కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే విజయమని అన్ని సర్వేలు చెప్తుంటే ఎలాగైనా ఆ గెలుపును అడ్డుకోవాలని కాంగ్రెస్ చూస్తుందని విమర్శించారు. ఇప్పటికే ప్రజా క్షేత్రంలో పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యల పట్ల పోరాటాలు చేసింది బిజెపి యేనని గ్రహించిన మేదావులు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించి గుణపాఠం చెప్పే విధంగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్, మంచికట్ల మల్లేశ్, గుండేటి శివశంకర్, తాడూరి రామకృష్ణ, జిట్ట కుమార్, అనుకారి సాయికృష్ణ, చల్ల అనూష్, గంగు సంపత్, పూదరి మధు, కోటగిరి ప్రశాంత్, శ్రీగాథ హరీష్, కొక్కుల ప్రణీత్, జాగిరి రాజేందర్, కొత్త అఖిల్, బొడిగే ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి బీసీ బిడ్డకు మద్దతు తెలిపిన పలువురు టిఆర్ఎస్ నాయకులు

*సుల్తానాబాద్ , ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి )*



నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ మెదక్ పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో బీసీ నాయకుడు పులి ప్రసన్న హరికృష్ణ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలంటూ టిఆర్ఎస్ నాయకులు పురం రమణ అన్నారు సోమవా రం యశోద నరహరి ఫంక్షన్ హాల్ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ హాజరుగాక వారికి మద్దతు తెలిపి గజమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# సర్వేయర్ల రికార్డుల నిర్వహణ పటిష్టంగా చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### 8 సర్వేయర్లకు ల్యాప్ టాప్ లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

*పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి-24:*

భూముల సర్వే సరిహద్దు రికార్డుల నిర్వహణ పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లాలోని సర్వేయర్ల కు నూతనంగా 8 ల్యాప్ టాప్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సర్వేయర్లు పని తీరు మెరుగు పర్చుకోవాలని, వారి నాణ్యమైన పనితీరుకు దోహదపడే విధంగా నూతనంగా అందించిన 8 ల్యాప్ టాప్ లను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, సర్వేయర్లు అనిల్, సునీల్, నరేష్, శ్రీనివాస్ కృష్ణప్రియ ,రాధిక, రాజశేఖర్, చారి ,రఘుపతి , సాయి చరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అల్లిపూర్ గ్రామంలో గంటలకొద్దీ యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతులు

గత ప్రభుత్వమే మేలు ఉండే అని రైతులు ముచ్చటించుకుంటున్నారు

గత పది సంవత్సరాలలో ఎన్నడు యూరియా కోసం లైనులు కట్టలేదని రైతులు వాపోతున్నారు.

రైతుబంధు డబ్బులు కూడా రాకపోవడంతో నీరసగా ఉన్న రైతులు



*జగిత్యాల, ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి*

రాయికల్ మండలం అల్లిపూర్ ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద యూరియా కోసం రైతులు గంటలకొద్దీ నిరీక్షణ చేయడం జరుగుతుంది . మరియు కొందరికి యూరియా బస్తాలు అందడం వలన మరి కొంత మంది రైతులు వెనుదిరిగిపోయారు. రైతులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం మా బాధలను పట్టించుకోవడం లేదు. యూరియా కొరత ఏర్పడం వల్ల పొలాలు పొట్ట దశలో ఉండడంతో తీవ్రగా నష్టపోతున్నాం అన్నరు. ఇప్పటికైనా ప్రభు త్వం మా బాధలను గుర్తించి సకాలంలో యూరియా కొరత లేకుండా చూడాలన్నారు.


## ఘనంగా విద్యార్థుల వీడ్కోలు సభ

ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన పూర్వ విద్యార్థులకు సన్మానం




*కొడిమ్యాల,ఫిబ్రవరి 24,(ప్రజాజ్యోతి):* మండల కేంద్రంలోని విజ్డమ్,విద్యాభారతి విద్యాసంస్థల్లో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు.విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆకట్టుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులు ఎజ్రా శాస్త్రి,పీటర్ పాల్,జాఫర్ లను పాఠశాల యాజమాన్యం సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం



*జగిత్యాల,ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి).*

గ్రామీణ మం. నర్సింగాపూర్ బైపాస్ రోడ్డుపై అదే గ్రామానికి చెందిన అత్తిని గంగాధర్ అనే వ్యక్తిని గుర్తుతెలియని బొలెరో వాహనం ఢీ కొని ఆపకుండా వెళ్లగా, తీవ్రంగా గాయపడిన గంగాధర్ ను స్థానికులు చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి.ప్రమాదానికి కారణమైన వాహనాన్ని సీసీ కెమెరా లో నిక్షిప్తమయ్యాయి.ఈ ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

ప్రతి జర్నలిస్టుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ సౌకర్యం కల్పించాలి

టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్



*పెద్దపల్లి ప్రతినిధి , (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 24:* జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు వినతిపత్రం అందించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా ఇంచార్జి వల్లాల జగన్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. జర్నలిస్టులందరికి వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి,ఉద్యోగుల మాదిరిగా ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని, ఇప్పటికే రెండు సార్లు వాయిదా వేసిందని,వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని అన్నారు.ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని అన్నారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఉచిత బస్ సదుపాయం కల్పించాలని అన్నారు.రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణి సుదర్శన్, నాయకులు ఇరుకుల్ల వీరేశం,సాబీర్ పాషా, సబ్బు సతీష్, చొప్పరి సుమన్,పూసాల రవి, జంగపల్లి సాగర్, సల్బాల ప్రశాంత్, శ్రీనివాస్,శోభన్,ప్రభాకర్ స్వామిల తోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ముస్తాబైన కనక సోమేశ్వరుడు

– కన్నుల పండుగగా కనక సోమేశ్వరుడి కళ్యాణం..

– 1200 ల యేండ్ల చరిత్ర గల సోమేశ్వర ఆలయం

– ఈ నెల 28 వరకు జాతర ఉత్సవాలు

– ఘనంగా గురువారం రథోత్సవం





*మల్లాపూర్ ఫిబ్రవరి24, ప్రజాజ్యోతి :*

పచ్చటి చెట్లు,పకృతి అహ్లాదకరమైన వాతావరణంలో చూడపక్కటి సోమేశ్వరుడి కొండపైన కోరిన కొర్కెలు తీరుస్తూ భక్తుల కొంగుబంగారం చేస్తూ శివలింగ రూపాదారుడు మహాశివుడు కొలువుదీరాడు. భక్తుల ఇలవెల్పుగా మారిన శ్రీ సోమేశ్వరుడి కొండపైన ఏటా భక్తులు మహా శివరాత్రి సమయంలో ప్రత్యేక పూజలు జరిపించి జాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని అధిక సంఖ్యలో శివ దీక్షావరులు 41 రోజులు మాల ధరించి నియమ నిష్టలతో శివరాత్రి రోజు వరకు ప్రత్యేక పూజలు జరిపించి స్వామివారి కృపకు పాత్రలు అవుతారు. ప్రతి సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించడానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటి సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సముద్ర మట్టానికి 800 మీటర్ల ఎత్తులతో ఉన్న కొండపైన సోమేశ్వరుడు శివలింగం రూపంలో కొలువుదీరాడు. ఈఆలయం కాకతీయుల కాలంలో నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. 1200 యేండ్ల చరిత్ర ఉన్న సోమేశ్వరుడి ఆలయానికి భక్తులు ఏటా వేల సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.బుధవారం మహాశివరాత్రి స్వామి వారి కళ్యాణ మహోతం నిర్వహిస్తారు.గురువారం కొండ కిందకు వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి రాత్రి సమయంలో రథోత్సవాన్ని వైభవోపేతంగా ఆలయ కమిటి సభ్యులు నిర్వహిస్తారని తెలిపారు. శుక్రవారం గ్రామంలోని హనుమాన్ మందిరం ఆవరణ ప్రాంతంలో ఉరుసు ఉత్సవాలు గ్రామ ప్రజలు జరుపుకుంటారు. ఐదు రోజులు జరిగే ఈ ఉత్సవాల్లో ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు నీటి వసతులు, కరెంటు సమస్యలు లేకుండా కొండపైకి రాత్రి సమయంలో భక్తులు ఎక్కడానికి ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుప్రసిద్ధ ఆలయమైన సోమేశ్వరుడి ఆలయానికి నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ నుండి భక్తులు అధిక సంఖ్మలో వస్తారని వచ్చిన భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా చూసుకుంటామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మహా శివరాత్రి నలుమూలల నుండి వచ్చిన భక్తులు జాగారం ఉండి ఉపవాసంతో కొండపైన ప్రత్యేక పూజలు రాత్రి సమయంలో శివయ్యకు జరిపిస్తారు. ఇలా జరిపించడం వల్ల వారి పాపాలు కడతేరి, పుణ్య ప్రాప్తి కలుగుతుందని నమ్ముతారు.



### భక్తులకు సకల వసతులు ఏర్పాటు చేసాం

**– ఆలయ కమిటీ చేర్మెన్ సంఘ రాజన్న**



భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసాం. భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపా కటాక్షాలను పాత్రులుకండి.జాగారాలు ఉండే భక్తులు రాత్రి సమయంలో కొండపైకి వెళ్ళుటకు అన్ని సిద్ధం చేశామన్నారు.

# నేటితరం యువతకు నాటి స్ఫూర్తి నింపండి: కెసిఆర్



*చొప్పదండి, ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి ) :*

నేటితరం యువతకు ఆనాటి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపాలని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. చొప్పదండి నియోజకవర్గం బిఆర్ఎస్ యువజన విభాగం ఇంచార్జ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్ కెసిఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ హామీలపై నిలదీయాలని, ప్రతి సమస్యపై స్పందించాలని సూచించారు. భవిష్యత్తు తెలంగాణ యువకులదేనని, గెలుపోటములు సహజమని, ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. త్వరలోనే పార్టీకి పునర్ వైభవం వస్తుందని, అధైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ పిడుగు తిరుపతి, సీనియర్ నాయకులు ఉస్కమల్ల మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలల్లో కాంగ్రెస్ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కి సీపీఎం మద్దతు

**సీపీఎంరాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ**

*జగిత్యాల, ఫిబ్రవరి24,ప్రజాజ్యోతి*



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సీపీఎం సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ తెలిపారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జి ల్లా కమిటీ సభ్యులు జి.తిరుపతి నా యక్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లె ల బాలకృష్ణ మాట్లాడుతూ మతోన్మా ద బీజేపీని ఓడించాలని, ఆల్ఫోర్స్ వి ద్యా సంస్థ ల అధినేత, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మె జారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో నలుగురు బీజేపీ ఎంపీలు ఉండి కేం ద్ర బడ్జెట్లో నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ని జామాబాద్ పసుపు బోర్డు ప్రకటించినప్పటికీ కేంద్రబడ్జెట్లో ఒక్కరూపాయి నిధులు కూడా కేటాయించలేదని ఆరోపించారు. కాజీపేట రైల్వే కోచ్, గిరిజన యూనివర్సిటీ విభజన హామీల్లో ఉన్నప్పటికీ ఏ ఒక్క అభివృద్ధి పని సాధించకుండా, బీజేపీ కేవలం కులాల, మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తుందని విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఎం జగిత్యాల జిల్లా కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్,సినియర్ నాయకులు భూతం సారంగపాణి, జిల్లా కమిటీ సభ్యులు ఇందూరి సులోచన, కోమటి చంద్రశేఖర్, నాయిని శారదా, మహిపాల్ నాయక్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సదరం మరింత సులభతరం

**21 రకాల కేటాగిరీలను చేర్చిన కేంద్రంలో వచ్చే నెల నుంచి ధరఖాస్తులు చేసుకునే అవకాశం**

*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి:*

సదరం సేవలు మరింత సులభం కానున్నాయి. మీ సేవ కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకొని వేచిచూసే భాధలు దూరం కానున్నాయి. స్వయంగా దివ్యాంగులే ధరఖాస్తు చేసుకునేలా కేంద్రం కొత్తగా యూనిక్ డిసెబిలిటీ ఐ.డీ (యూడీఐడీ) పోర్టల్ ను అందుబాటులోకి తెచ్చింది. ఈ పోర్టల్ లో సదరం సర్టిఫికెట్ లేనివారు కొత్తగా ధరఖాస్తు చేసుకోవచ్చు. సమగ్ర వివరాలతో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, సంతకం ఆధార్ లేదా మరేదైనా గుర్తింపు కార్డును అప్ లోడ్ చేయాల్సి వస్తుంది. అనంతరం సదరం శిబిరం జరిగే స్థలాన్ని ఎంపిక చేసుకొని అప్లికేషన్ సబ్మిట్ చేస్తే సరిపోతుంది. ఆ ధరఖాస్తును అధికారులు పరిశీలించి సదరం క్యాంపునకు ఎప్పుడు హాజరు కావాలనే వివరాలను ధరఖాస్తుదారుని మొబైల్ ఫోన్ కు పంపుతారు. శిబిరంలో సంబంధిత వైద్య నిపుణులు మెడికల్ రిపోర్టులను పరిశీలించి వైకల్యాన్ని నిర్ధారిస్తారు కాగా ధరఖాస్తు ఏ స్థాయిలో ఉందో తెలుసుకునే అవకాశం కూడా పోర్టల్ లో ఉంది. అయితే పోర్టల్ ను సిద్ధం చేసిన ప్రభుత్వం ప్రస్తుతం ట్రయల్ నిర్వహిస్తోంది.

### స్మార్ట్ గా సదరం సర్టిఫికెట్ :

సదరం సర్టిఫికేట్లు ఇప్పటివరకు ఎ4 పేపర్ లో జారీ అయ్యేవి. ఇకమీదట స్మార్ట్ కార్డు రూపంలో ఇవ్వనున్నారు. కార్డుపై ఐ.డి నెంబర్ లతో పాటు లబ్ధిదారుని ఫోటో, పేరు, వైకల్య రకం, వైకల్య శాతం వివరాలు ఉంటాయి. స్మార్ట్ కార్డును పోస్ట్ ద్వారా ఇంటికే పంపుతారు. ఇప్పటికే సదరం సర్టిఫికేట్ ఉన్న




వారికి కూడా స్మార్ట్ కార్డులను జారీ చేస్తున్నారు.

### పెరిగిన సేవలు:

ఇప్పటి వరకు మీ సేవ కేంద్రాల్లో సదరం స్లాట్ నమోదు చేసుకునేందుకు కేవలం ఐదు రకాల కేటగిరీల వారికే అవకాశం ఉండేది. ఇప్పుడు కేంద్రం కొత్తగా రూపొందించిన యూడీఐడీ పోర్టల్ లో మొత్తం 21 రకాల కేటగిరీలను చేర్చింది. ఇందులో ప్రధానంగా తలసేమియా, ఆటిజం, యాసిడ్ భాదితులు, న్యూరో సంబంధిత బాధితులు కూడా సదరం కోసం ధరఖాస్తు చేసుకోవచ్చు.

### దివ్యాంగులకు యూడీఐడీ కార్డులు :

దివ్యాంగులకు వైకల్య శాతం తెలియజేసేందుకు జారీచేస్తున్న సదరం ధృవపత్రాల స్థానంలో కొత్తగా యూడీఐడీ (యూనిక్ డిసేబిలిటీ కార్డు) జారీ చేయనున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఇవి అందుబాటులో ఉండగా మన రాష్ట్రంలో మార్చి నెల నుంచి అమల్లోకి తెస్తున్నారు. ఇప్పటికే ఈ కార్డులను కొందరు పొందుతుండగా ఇక నుంచి సదరం శిబిరానికి వచ్చే దివ్యాంగులందరికీ అందజేయనున్నారు. వైకల్య శాతం ఆధారంగా నిర్ధారిత రంగుల్లో జారీచేస్తారు. ఒక్కసారి వస్తే పునరుద్ధరించుకోవాల్సిన అవసరం ఉండదు. ఇప్పటి వరకు ఇస్తున్న సదరం ధృవపత్రాలు ఒక్క మన రాష్ట్రంలో మాత్రమే పని చేస్తున్నాయి. ఇతర రాష్ట్రాల్లో వీటిని పరిగణలోకి తీసుకోవడం లేదు. రైళ్లు, బస్సుల్లో రాయితీతో పాటు దివ్యాంగులకు సంబంధించి అన్ని సౌకర్యాలు పొందచ్చు.

### డిజిటల్ సంతకాలు :

దివ్యాంగులు ఎప్పటిలాగే జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరానికి హాజరు కావాల్సి ఉంటుంది. ఇందుకోసం మీ-సేవ కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. గతంలో మాదిరిగానే పరీక్షల అనంతరం ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేస్తారు. దివ్యాంగుల పూర్తి సమాచారం వైకల్య శాతం వైద్యుల లాగిన్ కు చేరుతుంది. ఒకసారి వివరాలు అన్నీ సరిగా ఉన్నాయో లేదో అని సరిచూసుకొని అప్లోడ్ కొట్టగానే కార్డు మంజూరవుతుంది. కార్డును జారీచేసే వారి సంతకం డిజిటల్ లో ఉంటుంది. ఇవి నేరుగా పోస్ట్ ద్వారా వస్తాయి. ఒకసారి వైకల్య శాతం నమోదు చేస్తే వాటిని పెంచడం తగ్గించడం ఉండదు. దాని ప్రకారమే ప్రభుత్వం పింఛన్ ను మంజూరు చేస్తుంది. ఈ ప్రక్రియ అంతా ఆన్ లైన్ లో చేస్తారు. పారదర్శకత ఆస్కారం ఉండదు. ఈ విషయమై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి, జగిత్యాల యం.రఘువరన్ గారు మాట్లాడుతూ దీనిపై పూర్తి స్థాయిలో మార్గదర్శకాలు రావాల్సి ఉందన్నారు. శాశ్వత ప్రాతి పదికన జారీ చేసే యూడీఐడీ కార్డు దేశం మొత్తం పని చేస్తుందని వెల్లడించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ రోజున ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు

**ప్రైవేట్ ఉద్యోగులు, కార్మికులకు వెసులుబాటు**

*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి:*



ఈనెల 27న జరిగే మెదక్ -నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులుబాట్లు ఇవ్వాలని కోరారు. ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు షిఫ్టుల సర్దుబాటు, డ్యూటీ గంటల తగ్గింపు, ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రత్యేక సాధారణ సెలవు, వెసులుబాట్లను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులం దరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## స్కూల్ విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా సైగలు చేస్తూ, వెంటపడి వేధించిన కేసులో నిందితుడికి 20 రోజుల జైలు శిక్ష

**26000/- రూపాయల జరిమానా**

*జగిత్యాల,ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి).*

జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన కేసులో ఒడ్డేటి చంద్ర తేజ (30) ధర్మపురి కి చెందిన వ్యక్తి స్కూల్ విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా సైగలు చేస్తూ, వెంటబడి వేధించిన కేసులో నిందితుడికి 20 రోజుల జైలు శిక్ష మరియు 26000/- రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి శ్రీమతి నీలిమ తీర్పునిచ్చారు.

## నవోదయ విద్యాలయాన్ని తరలించకుండ నేరెల్ల లోనే ఉంచే విధంగా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాల్సిందిగా సిఎంని కోరిన ప్రభుత్వ విప్



*ధర్మపురి (ఫిబ్రవరి 24)ప్రజా జ్యోతి :*

మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రోజున కరీంనగర్ లో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారి బహిరంగ సభలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రేవంత్ రెడ్డి ని కలిసి ధర్మపురి నియోజకవర్గంలోని నేరేల్ల వద్ద కేటాయించిన నవోదయ విద్యాలయాన్ని తరలించకుండా నెరెళ్ల లోనే ఉంచే విధంగా మరోసారి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వం తరఫున లేఖ రాయాల్సిందిగా కోరడం జరిగింది.దీని పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

## ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి':*

ఉద్యోగులు ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారుజగిత్యాల కలెక్టరేట్ సమీకృత కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటాషన్ సెంటర్ లో పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సెంటర్ ను కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సోమవారం నాడు సందర్శించారు. పోలింగ్ సరళి నీ పరిశీలించారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు ఎలాంటి ఆవంతరాలకు తావు లేకుండా సజావుగా ఎలక్షన్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనలు ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, ప్రతి ఒక్క సిబ్బంది తన మాన్యువల్ ను ఒకటికి రెండు సార్లు పరిశీలించు కోవాలని , విధులను పక్కగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూడాలని అన్నారు. గత రెండు రోజులు లో పోస్టల్ బాలట్ లకు గాను ,పురుషులు 101 మంది మహిళలు 26మంది . .మొత్తం గా 127 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు